*u*

*u*

*u*

*u*

*u*

*u*

*u*

*u*

*u*

*u*

*u*

*u*

*u*




రెండు గీతల మధ్య నుంచి ప్రారంభించి, ఏటవాలుగా క్రిందకు రాసి, cone ఆకారం వచ్చేలా పైకి రాసి....

....*b*, *v* లు మగించిన విధంగా చిన్న bowl ఆకారంతో పూర్తి చేయాలి.

**అభ్యాసం :**

‘v’ అ నేదివి ఎడిల్జాోన్అ క్షరంకాబట్టిన గంఎ త్తుకేంరాయాలి.

*v*

*v*

*v*

*v*

*v*

*v*

*v*

*v*

*v*


*v*

*v*

*v*

*v*

*v*




...ఇంకో .......లాగా పూర్తి చేయాలి. 'డబల్ యు' అని కాకుండ 'డబల్ వి' అని పలుకుతూ రాస్తే సులభమవుతుంది.

**అభ్యాసం :**

'W ' అనేది మిడిల్ జోన్ అక్షరం కాబట్టి సగం ఎత్తుకే రాయాలి.

w

w

w

w

w

w

w

w

w

w

w


w

w

w

w



‘C’ అనే అక్షరాన్ని సగం ఎత్తులో ‘త్రిప్పి’ రాసి....




....ఆ చివరి భాగాన్నుంచి అందులో సగ భాగానికి కలుపుతూ (పైకి) రాస్తూ




...పొడిగించి ‘C’ ఆకారాన్ని రాయాలి.

**అభ్యాసం :**

‘x’ అ నేదివి ఎడిల్‌జోన్‌అ క్షరం కాబట్టిన గంఎ త్తుకేరాయాలి.




సరిగ్గా '*u*' అనే అక్షరాన్ని చివరి గీత లేకుండా రాసి....




.....క్రిందకు ఇంకో సగం depth వరకూ పొడిగించి '*g*','*j*' లు ముగించినట్లుగా పూర్తి చేయాలి.

**అభ్యాసం :**

'*y*' అనేది లోయర్ జోన్ అక్షరం కాబట్టి సగం ఎత్తు, సగం depth లతో రాయాలి.








రెండు గీతల మధ్య
నుంచి ప్రారంభించిన
('3' అంకె రాసినట్లుగా)....




......'3' అంకెను
(క్రింది భాగం పెద్దదిగా)
పూర్తి చేసి......



సరిగ్గా........
మాదిరిగానే పూర్తి
చేయాలి

**అభ్యాసం :**

'z' లోయర్‌జోన్ అక్షరం
కాబట్టి గీత మీద సగం ఎత్తు, క్రింద
సగం Depth లతో రాయాలి.



దేవుడు 'చేతి'ని సృష్టించింది తుంచడం,
పట్టుకోవడం, విసరడం లాంటి పనుల కోసం.
'రాయడం' కోసం కాదు. మొన్న మొన్న మనం....
మన అవసరాల కోసం... భావాల్ని వ్యక్తపరచడం
కోసం, విజ్ఞానాన్ని భద్రపరచడం కోసం మనకు
మనమే కనిపెట్టుకున్న ఒక సాంకేతిక పరికరమే
'చేతిరాత'. దాన్ని అందంగా రాసినా అసహ్యంగా
రాసినా నూటికి నూరుపాళ్ళు 'మనమే'
కారణమవుతాం కానీ.....
దేవుడు కానే కాదు.

*Alphabet is the most*
*powerful thing in the*
*world as it contains all the*
*wisdom therein.*
*Except the problem of*
*understanding it together.*

# హ్యాండ్‌రైటింగ్‌ని ఆధారం చేసుకుని మనస్తత్వాన్ని విశ్లేషించగల

# గ్రాఫాలజీ

**'హ్యాం**డ్ రైటింగ్ ఈజ్ బ్రెయిన్ రైటింగ్' అంటుంది గ్రాఫాలజీ. చేతిరాత చెయ్యిరాయదు, మెదడు రాస్తుంది. అందుకనే మన టీచర్లు నేర్పించినట్లో, మన తల్లిదండ్రులు రాయమన్నట్లో రాయలేకపోతున్నాం.మనం పెరుగుతూ ఉంటే మన చేతిరాతలో తరచూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. హైస్కూల్లో ఒకలా, కాలేజ్‌లో మరోలా, చదువైపోయి ఉద్యోగం రాకముందు మరొకలా, ఉద్యోగం వచ్చి జీవితంలో సెటిలయ్యాక ఇంకో విధంగా మన చేతిరాత ఎందుకు మారుతుంది? మన మనస్తత్వాల్లో కూడా ఆయా వయస్సులను బట్టి, మన చుట్టూ ఉన్న వ్యక్తులు, పరిసరాలను బట్టి ఏ విధంగా మార్పులు వస్తున్నాయో, ఆ మార్పులన్నీ అదే విధంగా మీ చేతిరాతలో కూడా చోటు చేసుకుంటున్నాయి కాబట్టి చేతిరాతల్లో అన్ని మార్పులు కన్పిస్తున్నాయి.

'గ్రాఫాలజీ'కి ఇది అందమైన చేతిరాతా, అసహ్యమైందా అన్న ప్రస్తావన లేదు. కళ్ళను కట్టిపడేసేంత అందమైన చేతిరాతను రాసేవాళ్ళు చెడు లక్షణాలు కలిగివుంటే అవన్నీ ఆ చేతిరాతలో కనిపెట్టవచ్చు. అదే విధంగా చాలా మంచి లక్షణాలున్న వ్యక్తి చేతిరాత అసహ్యంగా వున్నా అందులోంచి అన్నివ ంచిల క్షణాలనూవి శ్లేషించవచ్చు.కానీస్పష్టంగా,అ ందంగారాాయడంఅ నేవిచేతిరాతకు ఉండవలసిన ప్రధాన లక్షణాలు కాబట్టి మంచి లక్షణాలను ప్రతిబింబించే విధంగా రాస్తూ స్పష్టంగా, అందంగా రాయగలగడం ఉత్తమ చేతిరాత లక్షణం. ఈ పుస్తకంలో వివరించిన క్యాలిగ్రఫీ, గ్రాఫాలజీ, గ్రాఫోథెరపీ అనే చేతిరాతకు సంబంధించిన మూడు శాఖలూ అధ్యయనం చేసి అవి సూచించిన సూచనల మేరకు రాస్తే.... అదే అత్యుత్తమ చేతిరాత అవుతుంది.

## హ్యాండ్‌రైటింగ్ ఈజ్ బ్రెయిన్‌రైటింగ్? ఎలా?

సైకిల్ తొక్కడం నేర్చుకునేటప్పుడు మాటి మాటికీ క్రింద పడిపోతూ ఉంటాం. ఎందుకంటే అది అప్పటిదాకా మన జీవితంలో అలవాటులేని ఒక కొత్త ప్రక్రియ. ఒకసారి హ్యాండిల్ కంట్రోల్ కాకనో, ఇంకోసారి పెడల్ మీద కాలు టెన్షన్‌తో ఆగిపోయి చక్రాలు కదలకో, మరోసారి బ్రేక్ వెయ్యడం మర్చిపోయి దేనికైనా మోటించేసో ఇలా పడిపోవడం జరుగుతూ ఉంటుంది. ఒక్కోసారి క్రింద పడ్డప్పుడు మోకాళ్ళో, మోచేతులో దోక్కుపోవడంతో – ఏ కారణంగా పడిపోయామా అని విశ్లేషించుకునో, మనకు సైకిల్ నేర్పించేవాళ్ళు చెప్పడంవల్లో తెలుసుకుని ఒక్కొక్క తప్పిదాన్నీ వెంటవెంటనే్ంెక్టిఫైచే సేసుకుంటాం.

సరిగ్గా అదే విధంగా జీవితంలో మొట్టమొదటసారిగా 'రాయడం' నేర్చుకునే టప్పుడు అక్షరం మనకు అలవాటవదు. ఒకటికి పదిసార్లు టీచర్‌గానీ, మదర్‌గానీ చెయ్యి పట్టి రాయించి దాని మీదుగా దిద్దించి మనం మళ్ళీ చూడకుండా రాస్తే కొద్ది కొద్దిగా అలవాటవుతుంది. ఇలా పూర్తిగా అలవాటయిం

తర్వాత ప్రతి అక్షరాన్నీ Sub concious mind కంట్రోల్ చేస్తూ వుంటుంది. మనం రాసే అక్షరాలు, పదాలు, వాక్యాలు కాలక్రమేణా వేగంగా రాయడానికి ఆ Sub concious mind వేగంగా మన చేతికి సందేశాలు పంపడమే కారణం. చిన్న వయసులో ఒక అక్షరమో, పదమో రాయాలంటే వాటి ఆకారాలను అక్షరాలను కూడబలుక్కుని వాటిని తయారు చేయడం జరుగుతుంది. క్రమేపీ ఎన్నివేల పదాలు రాసినా అవే అక్షరాలు వేరు వేరు సముదాయాలుగా ఏర్పడడంతో Sub concious mind వాటికి బాగా అలవాటుపపడిపోయి వుండడం వల్ల 'కూడ బలుక్కునే' ప్రక్రియ త్వరగా జరిగి మనం పదాలనుత్వ్వరగారాయడానికి,చ్ దవడానికిఉ పకరిస్తుంది.

సైకిల్ తొక్కేటప్పుడైనా, రాసేటప్పుడైనా, చదివేటప్పుడైనా ఏం చెయ్యాలన్నా ఈ Sub concious mind కంట్రోల్ తప్పనిసరి. Sub concious mind లో ఆలోచనా విధానాలు మనిషి మనిషికీ మారుతూ ఉంటాయి కాబట్టి, అదే ప్రతి అక్షరం యొక్క ఆకారం, దాని మీద వాడే ఒత్తిడికి కారణం కాబట్టి 'హ్యాండ్ రైటింగ్ ఈజ్ బ్రెయిన్ రైటింగ్, అనొచ్చు. అందుకే ప్రపంచంలో ఏ ఇద్దరి ఆలోచనా విధానం ఒకేలా ఉండదు కాబట్టి వారి మనస్తత్వాల్లో మార్పు, తద్వారా చేతిరాతలో కూడా. దీన్ని ఆధారం చేసుకుని Psychology ద్వారా పూర్తిగా శాస్త్రీయంగా అభివృద్ధి చేసిన శాస్త్రమే 'గ్రాఫాలజీ'.

**గ్రాఫాలజీ ద్వారా ఏం తెలుసుకోవచ్చు, ఏం తెలుసుకోలేం?**

గ్రాఫాలజీ ద్వారా ఆ వ్యక్తి ప్రస్తుత మానసిక పరిస్థితిని అంచనా వేయవచ్చు. మనస్తత్వం – మనుషుల్లో త్వరగా కలుస్తారా లేదా, అంతర్ముఖులా, బహిర్ముఖులా( Extrovert, Introvert ) ఆత్మస్థైర్యం, ఆత్మ న్యూనతా భావం, ఆధిపత్య ధోరణి, ఆశావాదం, నిరాశావాదం, విమర్శలకు క్రుంగిపోయి పొగడ్తలకు పొంగిపోయే మనస్తత్వం, మొండితనం, మూర్ఖత్వం, జ్ఞాపకశక్తి, రహస్య స్వభావం, ఎక్కువ / తక్కువ మాట్లాడే నైజం, అసూయ, అహంభావం, అసాంఘిక, మానసిక ఒత్తిళ్ళు, గోరంతలు కొండతలుగా చెప్పడం, గర్వం, ఒద్దిక, వాయిదా స్వభావం, సహృదయత వంటి లక్షణాలను అంచనా వేయవచ్చు.

ఇంకా... పాజిటివ్‌గా ఆలోచిస్తారా, ప్రతిదాన్ని నెగటివ్‌గా తీసుకుంటారా, విరోధ స్వభావులా నిదానంగా ఉంటారా, చురుగ్గా ఉంటారా, సమస్యలకు ఎలా స్పందిస్తారు? నిర్వహణా సామర్థ్యం, క్రమశిక్షణ, స్థితప్రజ్ఞత, జాలి, దయవంటి లక్షణాలను కూడా విశ్లేషించవచ్చు.

అంతేకాకుండా బాధ్యతా రాహిత్యం, ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్లుండే నిరుత్సాహ ధోరణి, అంతర్గత జ్ఞానం, దుబారా ఖర్చు, చపలత్వం, ఎవర్నయినా గుడ్డిగా నమ్మే తత్త్వం, విశాల మనస్తత్వం, ఆత్మవంచన, పరిస్థితులపై సదవగాహన, కోపం, సహనం, పట్టుదల, వాత్సల్యం వంటి గుణగణాలన్నీ బేరీజువేయవచ్చు.

అలాగే గ్రాఫాలజీని ఆధారం చేసుకుని ఏ లక్షణాలు విశ్లేషించడం వీలుపడదో తెలుసుకుందాం ఒక వ్యక్తి రాసిన చేతిరాతను చూచి ఆ వ్యక్తి వయస్సు, మగ, ఆడా అనే విషయాలు విశ్లేషించలేరు. హ్యాండ్‌రైటింగ్ అనేది 'బ్రెయిన్' రైటింగ్ అని నిర్ధారణ అయింది. కాబట్టి రాసిన వ్యక్తి కలాన్ని చేత్తో

పట్టుకుని రాశారా, కాలితో పట్టుకుని రాశారా, నోట్లో పెట్టుకుని రాశారా అని కూడా విశ్లేషించడం కష్టం. (యాక్సిడెంట్‌లో చేతిని పోగొట్టుకుని కాలివేళ్ళ మధ్య కలాన్ని పెట్టుకుని రాసే వారి గురించి, నోట్లో పెట్టుకుని రాసే వారి గురించి మీరు చదివే వుంటారు) చేతిరాతను చూసి 'భవిష్యత్తు'ను అంచనావెయ్యడం' గ్రాఫాలజీ'లోలేదు. అ లాచెప్పడంకుదరదు.

జీవితంలో ఎదురు దెబ్బలు, ఆర్థికంగా వచ్చే మార్పులు, స్నేహితులు, బంధువులు చేసే నమ్మకద్రోహం లేదా సహాయం వల్ల మన మానసిక ప్రవర్తనలో మార్పులు వస్తూ వుంటాయి. అటువంటి మార్పులన్నీ మీరు రాసిన చేతిరాతల్లో వచ్చిన మార్పుల ద్వారా కూడా గమనించవచ్చు. స్కూలు విద్యార్థిగా, బ్యాచిలర్‌గా, ఉద్యోగస్థుడిగా, బాధ్యతగల ఇంటి యజమానిగా ఇలా ఆయా పీరియడ్‌ని బట్టి మన మనస్తత్వాల్లో మార్పులు ఎలా చోటు చేసుకుంటాయో, ఒకే రోజులో లేదా ఒకే గంటలో కూడా మన మనస్తత్వంలో ఎన్నో మార్పులను గమనించవచ్చు. వృత్తి లేదా వ్యాపారంలో టెన్షన్స్ ఏక కాలంలో అధికారిగా, భర్తగా, తండ్రిగా, కొడుకుగా, అన్నగా (ఆడవారైతే వీటికి వ్యతిరేకపదాలు) వ్యవహరిస్తున్నప్పుడు మానసికంగా ఎలాంటి మార్పులు సంభవిస్తున్నాయో, అవన్నీ చేతిరాతలోకూడా( ఒకేరోజులోలేదాఒక గంటలో)మార్పులకుదారితీస్తాయి. మనభావాలను కంట్రోల్ చేసే గీతలు చేతిరాతలో చాలా వుంటాయి. అవన్నీ ఆయా భావాలకు అనుగుణంగా మారుతూ ఉంటాయి. ఆ మార్పు చేతిరాతలో భౌతికంగా కనబడుతుంది. అందుకనే ఒకే పేపర్ మీద రాసేటప్పుడు పై భాగంలో ఒకలాగా వుంటే, మధ్యలో ఇంకోలా, పేపర్ చివర్లో మరొక విధంగా చేతిరాత మారిపోతూ ఉండడం జరుగుతూ ఉంటుంది.

### 'గ్రాఫాలజీ' ఎక్కడెక్కడ వాడుకలో ఉంది?

ఇప్పటికే ఎన్నో సంవత్సరాలుగా అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో ఉద్యోగ నియామకల్లోనూ, నేర పరిశోధన విభాగంలోనే కాక ప్రియుడు/ప్రియురాలు లేదా భర్త/భార్యను సెలక్ట్ చేసుకోవడంలోనూ, వారి వారి వ్యక్తిత్వాలను స్వయంగా విశ్లేషించుకోవడానికి ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వం దీన్ని సైన్సుగా ఆమోదించి పాఠశాలల్లో ఒక పాఠ్యాంశంగా బోధిస్తున్నారంటే ఈ గ్రాఫాలజీ ప్రాముఖ్యత తెలుసుకోవచ్చు.

భారతదేశంలో ఇంకా దీన్ని సైన్సుగా గుర్తించకపోయినా ఫోర్జరీ కేసుల్లోనూ, నేరపరిశోధన విభాగంలోనూ, ఫోరెన్సిక్ ప్రయోగశాలల్లోనూ దీన్ని ఉపయోగిస్తున్నారు. ఉత్తర భారతదేశంలో దీని గురించి అవగాహన ఎక్కువగా ఉండడమేకాక అక్కడ కొన్ని విశ్వవిద్యాలయాలు గ్రాఫాలజీలో అందించే సర్టిఫికెట్ కోర్సులకు మంచి ఆదరణ లభిస్తోంది. దక్షిణ భారతదేశంలో చేతిరాత విశ్లేషణపై అవగాహన పోల్చి చూస్తే చాలా తక్కువ అని చెప్పొచ్చు. అదృష్టవశాత్తూ బెంగుళూరు, హైదరాబాదు, చెన్నై వంటి మహానగరాల్లోనే కాక దక్షిణ భారతదేశంలోని చిన్న చిన్న ప్రాంతాల్లో కూడా ఈ శాస్త్రం యొక్క అవగాహన ఇప్పుడిప్పుడే క్రమేపీ పెరుగుతోంది.

### దీన్ని ఎంతవరకూ పరిగణించవచ్చు?

ప్రపంచ ప్రఖ్యాత చేతిరాత విశ్లేషకులు (గ్రాఫాలజిస్టులు) కొన్ని వేల సంవత్సరాల నుంచి ఈ శాస్త్రంపై జరిపిన అధ్యయనాన్ని దృష్టిలో ఉంచుకుని చెప్పేదేంటంటే – 'గ్రాఫాలజీ ద్వారా నూటికి నూరు శాతం ఒక వ్యక్తి లక్షణాలు అంచనా వెయ్యడం సాధ్యంకాదు' అని. అయితే కొంతమంది

ప్రముఖులు 70 శాతం వరకే విశ్లేషించడం సాధ్యమవుతుందంటే చాలామంది కాకలు తీరిన చేతిరాత విశ్లేషకులు కాదూ, 90 శాతం వరకూ ఈ గ్రాఫాలజీ ద్వారా మనిషి మానసిక స్థితిని తెలుసుకోవచ్చు' అంటున్నారు.

**ఈ శాస్త్రం ఎక్కడ, ఎలా మొదలైంది?**

మన దేశంలో ప్రత్యేకించి దక్షిణ ప్రాంతంలో దీని గురించి మొన్న మొన్నటిదాక పెద్దగా తెలియదు గానీ చైనా, అమెరికా వంటి దేశాల గత చరిత్ర తిరగేస్తే కొన్ని వేల సంవత్సరాల క్రితమే ఈ శాస్త్రానికి సంబంధించి 'విత్తనం' వేశారు. తరువాత్తరువాత ఎన్నో వందల మంది ఆ బీజానికి నీళ్ళుపోసి, ఎరువువేసి, కాపాడి కొంతమంది 'కలుపు' తీసి ఆ రోజుకి ప్రపంచంలో దీన్నో వేళ్ళూనిన మహావృక్షం చేశారు. దాని ఫలాలు ఈ రోజు మనస్తత్వ శాస్త్రం, సంఘసేవ, వైద్యం, విద్య, వ్యాపారం, వ్యక్తిగత వికాసం, నేర పరిష్కారంవంటి ఎన్నో రంగాలు అనుభవిస్తున్నాయి.

రెండోశతాబ్దంలోనేన రాటోనియస్ట్రాంక్విలస్అ నేరోమన్చరిత్రకారుడుఆ గస్టస్సీ జర్ కుత్సిత స్వభావుడనీ అంతగా నమ్మదగ్గ వ్యక్తి కాదని అతని చేతిరాత ద్వారా విశ్లేషించాడు. ప్రాచీన చైనా తత్వవేత్తలు అప్పటి కళాకారులను వారి వారి చేతిరాతల ఆధారంగా వారి లక్షణాలను అంచనా వేసి వారి వైశిష్ట్యాన్ని అంగీకరించేవారట.

ఈ రోజుల్లో GRAPHOLOGY గా వ్యవహరింపబడే ఈ Handwriting Analysis ని పూర్వం వేరు వేరు పదాలతో పిలిచేవారని చరిత్ర చెబుతోంది. పదిహేడవ శతాబ్దంలో ఎ.పాస్పర్ అనే రచయిత రచించిన ఈ శాస్త్రానికి సంబంధించిన ఆర్టికల్ –' IDEOGRAPHIA ' తరువాతి తరాల గ్రాఫలజిస్టులకు ఎంతో మార్గదర్శకమైంది. ప్రముఖ అమెరికన్ కవి 'ఎడ్గార్ అలెన్ పో' చేతిరాతవి శ్లేషణపైరాసినవ్యాసాల్లోఈ శాస్త్రాన్ని' AUTOGRAPHERY'గావ్యవహరించారు.

మూడు వేల సంవత్సరాల క్రితం నుంచీ పాశ్చాత్య దేశాలలో ఈ శాస్త్రాన్ని నమ్ముతూ పరిశోధనలు చేస్తున్నా మొట్టమొదటసారిగా 1662లో ఈ శాస్త్రానికి సంబంధించిన మొదటిపుస్తకం "How to judge the nature and character of a person from his handwriting" వెలువడింది. ఈ పుస్తకాన్ని రచించిన ఇటాలియన్ ఫిజీషియన్' Camillo Baldo' ను 'చేతిరాత విశ్లేషణ పితామహుడు' గా వ్యవహరిస్తారు. ఈయన Bologne University లో వైద్య మనస్తత్వ శాస్త్రాలలో ప్రొఫెసర్గా పనిచేశారు. ఆయన తరువాత పారిస్కు చెందిన Abby, Michon ఈ శాస్త్రానికి 'GRAPHOLOGY ' అనే నామకరణం చేశారు. సహచరులతో కలసి "Graphology, the art of knowing men by their handwriting" అనే పుస్తకాన్ని రచించి, ఎన్నో విలువైన ప్రయోగాలు జరిపి తరువాతి తరాలకు ఈ గ్రాఫాలజీ శాస్త్రానికి సంబంధించిన ప్రమాణాలు నిర్దేశించగలిగారు.

**విశ్లేషణకు ఉపకరించే 'పదహారు' అంశాలు :**

ఇంగ్లీషు చేతిరాతను ఆధారం చేసుకుని ఒక వ్యక్తి మానసిక స్వభావం, మంచి, చెడు లక్షణాలను అంచనా వేయడానికి కనీసం పదహారు అంశాలను పరిగణనలోనికి తీసుకోవాలి. అవి : చేతిరాత వంకర; అక్షరాల ఎత్తు, లోతులు; స్పేసింగ్; వాక్యాల ఆరోహణ, అవరోహణ క్రమం; అక్షరాల సైజు,

వంకర్లలో తేడాలు; అక్షరాలను ఎప్పుడూ ఒకే విధంగా రాయగలగడం; అక్షరాలను కలిపే విధానం; అక్షరాల సైజు; వేగంగా, నిదానంగా రాసే విధానం; అక్షరాల మీద చూపే ఒత్తిడి పొడి అక్షరాలు, కలిపి రాత, లయ; అక్షరాల ప్రారంభ, చివరిగీతలు; రాతలో రిచ్‌నెస్; మార్జిన్లు; సంతకాలు.

ఈ పదహారు అంశాలను కూలంకుషంగా పరిశీలించి, ఒకదానితో ఒకటి అన్వయించి ఎంతోని శితంగాచేసేప రిశోధనేచేతిరాతవి శ్లేషణ( Handwriting Analysis- Graphology)

**గ్రాఫాలజీ ద్వారా గుర్తించగల లక్షణాలు, సాక్ష్యాలు :**

**1) ఆలోచనలు ప్రవాహం :**




ఈ విధంగా రాసేవారు (‘ g’ అనే అక్షరాన్ని ‘8’ అనే నెంబర్‌లాగా) మంచి మంచి ఆలోచనలు వెంట వెంటనే చేయగలుగుతారు. వీటిని ఎక్కువగా కలిపిరాతలోనూ, సంతకాల్లో పెద్ద అక్షరాలలోనూ గమనించవచ్చు వీరు మంచి వక్త, రచయితలు అయివుంటారు.

**2) భోళా స్వభావం :**





*a,o* అనే అక్షరాలు రాసేటప్పుడు లోపలికి తీసుకెళ్ళకుండా, ‘లూప్’ లేకుండా రాసేవారు ముక్కు సూటిగా, దాచుకోకుండా, ఫ్రాంక్‌గా మాట్లాడతారు. అడక్కుండానే అభిప్రాయాలు చెప్పడం, సలహాలివ్వడం వంటి లక్షణాలను కూడా గమనించవచ్చు.

**3) సహృదయత :**




పదాలకు సంబంధించిన చివరి గీతలు పొడుగ్గా ముగించేవారు సహృదయులై వుంటారు. వారి భావాల్ని ఇంకొకరితో పంచుకోవాలనుకుంటారు. వీరి సహృదయతకు ఎప్పుడూ ప్రత్యేక గుర్తింపు లభిస్తూడు ంటుంది.

**4) గమ్యం :**




పై మూడు ఉదాహరణల్లోని ‘*t*’ బార్ (‘*t*’ అక్షరం మీద రాసే ‘అడ్డగీత’ను ‘*t*’ బార్ అంటారు) గమనిస్తే మన గమ్యాలకు, మన చేతిరాతలో ‘*t*’ బార్‌కు ఎంత సారూప్యం ఉందో తెలుస్తుంది. మొదటి ఉదాహరణలో ‘*t*’ బార్ చాలా క్రింది స్థాయిలో ఉంది. వీరు ఆత్మన్యూనతా భావంతోనూ, ఓడిపోతామన్న భయంతోనూ, సరయిన గమ్యం లేకుండానూ ఉంటారు. రెండవ ఉదాహరణలో ‘*t*’ బార్ మూడొంతులు పైభాగంలో ఉంది. వీరు నిజమైన, సాధించగల గమ్యాలను ఎంచుకుంటారు, సాధిస్తారు. ఇక మూడవ ఉదాహరణ. ఇందులో *t*’ బార్ మరీ అక్షరం పై భాగాన ఉంది. వీరు శక్తికి, సామర్థ్యానికి మించిన గమ్యాలు ఎంచుకుని, వగటి కలలు కంటూ ఉంటారు.

**5) హాస్యప్రియత్వం :**




అక్షరాల ప్రారంభంలో రింగు రింగుల గీతలు వీరిలోని హాస్య ప్రియత్వాన్ని తెలియజేస్తాయి. వీరు ‘గుచ్చినట్టు’ మాట్లాడతారు.

**6) ఊహాలోకం :**



*y, g* మరియు *j* అనే అక్షరాలకు పొడవాటి, వెడల్పైన క్రింది లూప్స్ ఇచ్చే అలవాటున్నవారు ఊహాలోకాల్లో విహరిస్తూ ఉంటారు. గోరంత విషయాన్ని కొండంత చేసి చెప్పే నైజం వీరిలో గమనించవచ్చు.

**7) స్వతహా ఆలోచనాపరులు :**




'*t*' లు, '*d*' లు చిన్నవిగా, లూప్‌లు లేకుండా రాసేవారు స్వతహాగా నిర్ణయం తీసుకోగలరు, ఆలోచించగలరు. ఎవరి సహాయమూ లేకుండానే వీరి పనులను వీరు చేసేసుకుంటూ పోతారు.

**8) స్వతంత్రత, సృజనాత్మకత :**





'గుంపులో గోవింద' లాగా కాకుండా ఒక ప్రత్యేక గుర్తింపు కోసం ఆరాటపడే 'యువకుల్లో' ఎక్కువ ఈ '*i*' అక్షరం మీద సున్నా చుట్టడం గమనించవచ్చు. అంతేకాక వీరు ఆర్టిస్టిక్‌గానూ, సృజనాత్మక శక్తి కలిగి ఉంటారు. అత్యంత సాధారణమైన జీవితాన్ని వీరు ఊహించుకోనైనా లేరు.

**9) దివ్యజ్ఞానం :**




పదం పూర్తవకముందే విడగొట్టినట్టు రాయడం, కలిపిరాత మధ్యలో పొడి అక్షరాలు రాసేవారు దివ్యజ్ఞానం కలిగి వుంటారు. చాలాసార్లు జరగబోయే పరిస్థితుల్ని ముందే ఊహిస్తూ, సఫలమవుతారు.

**10) చిరాకు :**





'*i*' మీద చుక్కకు బదులు గీత గీసేవారు అది రాస్తున్నప్పుడు ఎంతో చిరాకుగా ఉండివుంటారు. ఆ గీత ఎంత పెద్దగా ఉంటే అంత ఎక్కువ చిరాకన్నమాట.

**11) వైవిధ్యం :**




లోయర్ జోన్ అక్షరాలు రాసేటప్పుడు పొడవుగా క్రిందకు రాసేవారు 'వెరైటీ'ని బాగా ఇష్టపడతారు. వీరికి త్వరగా 'బోర్' కొడుతుంది. భౌతికంగా శక్తివంతులు.

**12) వర్తమాన ప్రియులు :**



అన్ని అక్షరాలు మిడిల్‌జోన్‌లోనే ఇమిడ్చి అప్పర్‌జోన్లు, లోయర్‌జోన్లు కనపడకుండా రాసేవారు సరయిన మానసిక పరిపక్వత చెందనివారు. వారి ఆశయాలు, సిద్ధాంతాలు తరచుగా మారిపోతూ ఉంటాయి. వీరికి భవిష్యత్తు గురించి అసలు ఆలోచించక, వర్తమానంలోనే కాలం గడిపేస్తూ ఉంటారు.

**13) ఒత్తిళ్ళు :**




***y,g*** లు అసంపూర్ణంగా రాసేవారు జీవితంలో భాగస్వామి కారణంగానో, బంధువుల కారణంగానో ఎన్నో ఒత్తిళ్లకు లోనైనవారు. వీరికి జీవితంలో ఏదో అసంపూర్ణత ఉండి ఉంటుంది.

**14) ఆత్మస్థైర్యం :**



‘***t*** బార్‌ని వర్లులా పొడవుగా ఖగిస్తూ రాసేవారు ఎంతో నమ్మకంతో గట్టిగా మాట్లాడుతారు. వీరు మాట్లాడేదాంట్లో వాస్తవం లేదని వీరికి తెలిసినా ఎంతో ఆత్మస్థైర్యంతో హుందాగా చెప్తారు.

**15) హుందా, ఠీవి :**




***d,t*** లు రాసేటప్పుడు అవసరాన్ని మించి ఎత్తుగా, పొడవుగా రాసేవారు మీరు వారిని గౌరవించాలని, హుదాగా స్వీకరించాలని అనుకుంటారు.

**16) వాయిదా ధోరణి :**



‘***t*** ’ మీద రాసే ‘***t*** ’ బార్‌ని కుడివైపుకన్నా ఎడమవైపు ఎక్కువగా రాయడం, లేదా కేవలం ఎడమ వైపే రాసేవారు ఈ రోజు చేసేయ దగ్గ పనిని ‘రేపు చేద్దాంలే’ అనుకుంటారు. వీరు స్వతహాగా బద్ధకస్తులు.

**17) కోపం, అసహ్యం :**



పదం ప్రారంభంలో Base line కంటే క్రింది భాగం నుంచీ, అసహజంగా ప్రారంభించి రాసేవారు కోపస్థులు, దురభిప్రాయులు. వీరికి వీరి చుట్టూ ఉండే మనుష్యుల మీద, పరిస్థితుల మీద సదభిప్రాయం ఉండదు.

**18) ద్వందార్థ ధోరణి :**



సన్నగా పూర్తయే '*t*' బార్ రాసేవారు సూదంటు మాటలతో అవతలివారి మనసును గుచ్చే నైజం ఉన్నవారు. వీరి మాటలకు రెండు అర్థాలు వచ్చేలా (అతి) తెలివిగా మాట్లాడతారు. రెండవ '*t*' లో చూపిన విధంగా '*t*' బార్ కుడివైపు నుంచి ఎడమ వైపుగా రాస్తే ఆత్మ విమర్శ చేసుకునే వారై వుంటారు.

**19) రహస్య స్వభావం :**




'*O*' అనే అక్షరం పూర్తి చేసేటప్పుడు కుడివైపు లోపలికి సున్నా చుట్టినట్టు రాయడం అలవాటున్నవారు రహస్యాల్ని అంత తేలిగ్గా బయటపెట్టరు. ఆ సున్నా (లూప్) ఎంత పెద్దదయితే అంతటి రహస్య స్వభావం వున్నవారన్నమాట.

**20) స్వార్థపరులు :**



'*o*' '*e*' లు చాలా సన్నగా అతుక్కుపోయినట్లు రాసేవారు స్వార్థపరులు. వారి మాట మీరు వింటే తప్ప, వారికేదైనా ఒరుగుతుందనుకుంటే తప్ప మీ మాట వినరు. వీరు చాలా సంకుచిత స్వభావులు.

**21) విశ్లేషణాత్మక ఆలోచనాపరులు :**



'*m*' '*n*' ల ంరాసేటప్పుడు '*u*' ఆ కారంవ చ్చేలారాసేవారువాస్తవాలనువి శ్లేషించడంలో సమర్థులు. వీరు ప్రతి విషయాన్నీ, పరిస్థితిని ఎంతో అర్థవంతంగా విశ్లేషించి నిర్ణయాలు తీసుకోగలుగుతారు.

**22) ఒంటరి జీవి :**



'y' 'j' 'g' లు రాసేటప్పుడు క్రింది లూప్స్ అతుక్కుపోయినట్లు రాసేవారు ఎవర్నీ అంత తేలిగ్గా నమ్మరు. వీరి గురించి తెలుసుకునే అవకాశం ఎవరికీ ఇవ్వరు. ఒంటరితనాన్ని ఎక్కువగా కోరుకుంటూ విజయానికి దూరంగా ఉంటారు.

**23) కలహప్రియులు :**



'g' 'y' 'j' లలో లూప్‌కి బదులు కుడివైపు పైకి రాసేవారు క్రూరంగా ఉంటారు. ఎక్కువ పోటీతత్త్వం ఉన్న ఆటలవైపో లేదా హింస వైపో వీరు మొగ్గు చూపుతారు.

**24) వాదనా ధోరణి :**




చీల్చినట్లు,క లవకుండా' p' రాసేవారుఎ క్కువవాదిస్తూఉ ంటారు.

**25) జ్ఞాపకశక్తి :**



'j', 'i' ల మీద చుక్క దగ్గరగా రాసేవారు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశీలించే వారయివుంటారు. వీరు మంచి జ్ఞాపకశక్తి కలిగి వుంటారు.

**26) ఏకాగ్రత :**




మరీ చిన్న చిన్న అక్షరాలు రాసే అలవాటున్న వారు ఎక్కువ ఏకాగ్రత కలిగి వుంటారు. ఒక్కసారి ఒక్క విషయం మీదే వీరు ఎక్కువ ఏకాగ్రత చూపిస్తారు. ప్రపంచంలో చాలామంది విజయం సాధించినవారి వెనుక రహస్యమిదే.

**27) విశాలమైన ఆలోచనా ధోరణి :**




'm','n', 'i' , 'h' ల మీద సూది మొనలాంటి కొసలు రాసేవారు మెరుపు వేగంతో ఆలోచించగలుగుతారు. ఆ ఆలోచనలు కూడా పరిస్థితులకు అనుకూలంగా ఎంతో విశాలంగా వుంటాయి. వీరికి విషయాలను తెలుసుకోవాలన్న జిజ్ఞాస ఎక్కువ వుంటుంది. ఓపిక తక్కువ ఉంటుంది. ఎంతో తెలివిగలవారు. దుడుకుతనం ఎక్కువగా ఉంటుంది.

**28) సాంస్కృతికాభిలాష :**



చిన్న అక్షరం 'd' రాసి, చివరిభాగాన్ని పైనే ఆపేసేవారు, పెద్ద అక్షరం E రాసేవారు మేథ్స్ సింబల్ లాగా రాసేవారు సంగీతం, ప్రయాణం, సాహసకృత్యాలు, ఇష్టపడుతుంటారు. వీరు మంచి భోజనప్రియులు కూడా.

**29) బాధ్యతాయుత వ్యక్తి :**



పెద్ద అక్షరాలు M,W,S,Y రాసేటప్పుడు అక్షరం ప్రారంభంలో ఒక పెద్ద లూప్ ఇస్తూ రాసేవారు ఎక్కువ మందిని అజమాయిషీ చేయాలనుకుంటూ ఉంటారు. వీరికి మంచి బాధ్యతాయుతమైన 'నాయకత్వ' లక్షణాలు ఎక్కువగా ఉంటాయి.

**30) గాంభీర్యం :**




కుడివైపు క్రిందకు వంగి, చివరి భాగం మొద్దుబారినట్లుండే 't' బార్ రాసేవారు అవతలివాళ్ళను కోప్పడకుండానే, ఆదేశించకుండానే వీరిని అనుసరించేలా చేసుకుంటారు. ముఖంలోనూ ప్రతి కదలికలోనూ గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు.

**31) వ్యవహార చాతుర్యం :**



క్రమేపీ క్రింది వైపుకు వంగిన 'm', 'n' లు రాసేవారు ఏ విషయాన్నైనా ఇతరులు వినాలనుకునే విధంగా చెప్పగల నేర్పరులు. ఘాటయిన విషాయాన్ని కూడా సున్నితంగా వివరించగల చాకచక్యం, వ్యవహారాల్ని సునాయాసంగా చక్క బెట్టగల చతురత వీరిలో ఉంటుంది.

**32) ద్వైపాక్షిక వైఖరి :**




ఒకే పదానికి లేదా వాక్యానికి సంబంధించిన అక్షరాలను వేరు వేరు కోణాలతో రాసేవారు ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తూ ఉంటారు. వీరు చెప్పేదొకటయితే చేసేది మరొకటి. వీరే ఊహించలేనంతగా వీరి మనసు పరిపరివిధాల పరిభ్రమిస్తూ ఉంటుంది.

**33) ఉరకలేసే ఉత్సాహం :**




't' బార్‌ని ఇలా పొడుగ్గా రాసేవారు పొంగిపొరలే ఉత్సాహంతో ఉంటారు. ఉత్సాహంగా ఉల్లాసంగా ఉండే వీరంటే ఇతరులు ఇష్టపడతారు. ఇతరుల్ని ఎంతగానో ఉత్ప్రేరించగల ఉత్సాహం – విజయ రహస్యం.

**34) అబద్దాల కోరు :**




'o' అనే అక్షరంలో ఎడమవైపు, కుడివైపు సున్నాలు (లూప్) రాసేవారు అబద్దాన్ని నిజం చెప్పినంత తియ్యగా చెప్పగలుగుతారు. వీరు నమ్మదగిన వారు కాదు.

## 35) సమర్థులు - నేర్పరులు



'r' , 'h' రాసేటప్పుడు చతురస్రాకారంతో రాసేవారు మంచి సమయస్ఫూర్తితో చెడిపోయిన సంబంధాలను కూడా కలపగల సమర్థులు. వీరు నేర్పు, సమన్వయాల కలబోత వంటివారు.

## 36) ఆశావాది :




గుర్తించదగ్గ ఆరోహణ క్రమంలో రాసిన లైన్లు 'ఆశావాదాన్ని' గురించి చెబుతాయి. ఆ లైన్లు ఎంత ఎత్తుగా వుంటే అంతటి ఆశావాదులన్నమాట.

## 37) వాగుడుకాయ :



'*o*', '*a*' అనే అక్షరాలు పూర్తి చేసేటప్పుడు కలపకుండా రాసేవారు ఎక్కువగా మాట్లాడతారు. ఈ అక్షరాలపై భాగంలో ఎంత స్థలం ఉంటే అంత వారి నోరు కూడా తెరుచుకునే వుంటుంది. ఈ స్థితి కొనసాగి వీరికి వినడానికి ఎవరూ లేకపోతే వాళ్ళతో వారే మాట్లాడుకుంటారు.

## 38) మొండివారు :



'*t*', '*d*' అ నేఅ క్షరాలురాసేటప్పుడువొుదటిగీ తకూెండవగీతకూవ ఎధ్య 'A', ఆకారంలో ఉన్న స్థలం 'మొండితనాన్ని' సూచిస్తుంది. ఆ స్థలం ఎంత ఎక్కువగా ఉంటే అంతటి మొండివారన్నమాట.

**39) విమర్శల విరోధి :**



' *t*, ' *d* ' అనే అక్షరాలు రాసినప్పుడు నిలువు గీతలో లూప్ ఇచ్చేవారు చిన్న చిన్న విమర్శలకు కూడా తీవ్రంగా స్పందించి చాలా బాధపడతారు. '*d* ' లోని లూప్ వ్యక్తిగత విమర్శలకు క్రుంగిపోయే స్వభావం గురించి సూచిస్తే ' *t* ' లోని లూప్ ఆలోచనల సిద్ధాంతాలపట్ల విమర్శలకు క్రుంగిపోయే ధోరణి గురించి సూచిస్తుంది.

**40) కోపిష్టి :**



' *t* ' బార్‌ని కేవలం కుడివైపుకే రాస్తూ కాస్త పైకి రాసేవారు ఎక్కువ కోపాన్ని ప్రదర్శిస్తారు. ' *t* 'అ నేఅ క్షరాన్నికుడివైపువైపువ ంచిరాస్తూ ' *t* ' బార్‌నికుడివైపురాసేవారువ ఎరీకోపస్థులు.

## మీ / ఇతరుల చేతిరాతలను విశ్లేషించే ముందు

**ఇతరులకంటే ముందు మీ చేతిరాతను విశ్లేషించుకోండి. మీ చేతిరాత విశ్లేషించుకునే మందు :** మీరిదివరకే రాసిన రెండు పేజీల చేతిరాత తీసుకోండి. ఇంతకుముందు చూసిన లక్షణాలలో మీ చేతిరాత ఎన్నింటిని కలిగివుందో తెలుసుకోండి. మీ చేతిరాత కానీ ఇతరుల చేతిరాత కానీ ఇంకా క్షుణ్ణంగా విశ్లేషించుకోవడానికి మీరు మరి కొన్ని విషయాలు గమనించాలి. అవి

**:మార్జిన్లు :**

"తెల్లకాగితం మనిషి జీవితం .... " అన్నాడో కవి. నిజం. మన జీవితం తెల్లకాగితమైతే దాని మీద ఉన్న అక్షరాలు, మార్జిన్లు మనం ఇతరులతోనూ, పరిస్థితులతోనూ స్పదించే విధానం తెలుపుతాయి. తెల్లకాగితం మీద రాసేటప్పుడు ఎడమవైపు నుంచి కుడివైపుకు, పోనూ పోనూ పై నుంచి క్రిందకూ రాసుకుంటూ పోతాం కాబట్టి తెల్లకాగితం మీద ఎడమ, పై భాగాలను భూతకాలంలోనూ కుడి, క్రింది భాగాలను భవిష్యత్తుతోనూ పోల్చవచ్చు.

గ్రాఫాలజీ ప్రకారం తెల్లకాగితం మీద కుడివైపు కంటే ఎడమవైపు ఎక్కువ మార్జిన్ వుండాలి. మనంసాధారణంగాఉ పయోగించే సైజుేపపరువీ ఎదఒ కటిన ఎంచి A4/ ఒకటిన్నర అంగుళాల

మార్జిన్  ఎడమవైపు వదిలి కుడివైపు దాదాపు పేజీ చివరి వరకూ రాయవచ్చు. ఇది సరయిన మార్జిన్ విధానం. ఇప్పుడు వివిధ రకాలుగా మార్జిన్లు ఇచ్చే వారి మనస్తత్వాలను విశ్లేషిద్దాం.

### వైపులా సమానమైన మార్జిన్లు :

వీరు ‘ప్రదర్శన’కు ఎక్కువ ఇష్టపడతారు. అందం, ఆకర్షణ, క్రమం వంటి వాటి పట్ల ఎక్కువ మొగ్గు చూపుతారు. వీరి పుస్తకాల అరలు, బట్టలు, చుట్టుప్రక్కల వాతావరణం ఎంతో సిస్టమేటిక్‌గా ఉండాలనుకుంటారు.

వీరు ‘ప్రదర్శన’కు ఎక్కువ ఇష్టపడతారు. అందం, ఆకర్షణ, క్రమం వంటి వాటి పట్ల ఎక్కువ మొగ్గు చూపుతారు. వీరి పుస్తకాల  అరలు, బట్టలు, చుట్టుప్రక్కల వాతావరణం ఎంతో సిస్టమేటిక్‌గా ఉండాలను కుంటారు. వీరు ‘ప్రదర్శన’కు ఎక్కువ ఇష్టపడతారు.  అందం, ఆకర్షణ, క్రమం వంటి వాటి పట్ల ఎక్కువ మొగ్గు చూపుతారు. వీరి పుస్తకాల  అరలు,

### ఎడమవైపు ఎక్కువ మార్జిన్ :

గతాన్నినసూచించే‘ ఎడమవైపు’ఎ క్కువవ ార్జిన్ వదిలి రాసేవారు గతంలో ఏదో బాధాకరమైన సంఘటన జరిగి, దాని తాలూకు చేదు అనుభవాల నుంచి బయట పడలేక కుమిలిపోతుంటారు. వారి ప్రమేయం లేకుండానే  వారికి, వారి గతానికి మధ్య వారధి ఏర్పడుతుంది.

గతాన్ని సూచించే ‘ఎడమవైపు’ ఎక్కువ మార్జిన్ వదిలి రాసేవారు గతంలో ఏదో బాధాకరమైన సంఘటన జరిగి, దాని తాలూకు చేదు అనుభవాల నుంచి బయట పడలేక కుమిలిపోతుంటారు. వారి ప్రమేయం లేకుండానే  వారికి, వారి గతానికి మధ్య వారధి ఏర్పడు తుంది. గతాన్ని సూచించే ‘ఎడమవైపు’ ఎక్కువ మార్జిన్ వదిలి రాసే

### కుడివైపు ఎక్కువ మార్జిన్ :

భవిష్యత్తును సూచించే ‘కుడివైపు మార్జిన్’ ఎక్కువ వదిలి రాసేవారు విజయందాకా వెళ్ళకుండానే ఆగిపోయి వెనక్కి తిరిగి గతం నుంచి మళ్ళీ ఆపనిని  ప్రారంభిస్తారు. అంటే వారికి తెలియకుండానే వారికి, విజయానికి మధ్య ఒక “ఊహా వారధి” ని నిర్మించేసుకుంటారు.

భవిష్యత్తును సూచించే ‘కుడివైపు మార్జిన్’ ఎక్కువ వదిలి రాసేవారు విజయందాకా వెళ్ళకుండానే ఆగిపోయి వెనక్కి తిరిగి గతం నుంచి మళ్ళీ ఆపనిని ప్రారంభిస్తారు. అంటే వారికి తెలియకుండానే వారికి, విజయానికి మధ్య ఒక “ఊహా వారధి” ని నిర్మించేసుకుంటారు. భవిష్యత్తును సూచించే ‘కుడివైపు మార్జిన్’ ఎక్కువ వదిలి రాసేవారు

### నాలుగువైపులా ఎక్కువ మార్జిన్లు :


నాలుగు వైపులా ఎక్కువ మార్జిన్లు వదిలి న్యూస్‌పేపర్లో ఒక ‘కాలమ్’ లాగానో, కవితలు రాసినట్లో రాసేవారు నలుగురి సహాయం లేకుండా ఏ పనీ చేయలేని వారయి వుంటారు. అందరిలాగే తనని తాను  ఈ సమాజంలోనూ, పరిస్థితులతోనూ ఇమిడ్చుకోలేని వారు.

## ఎడమ, కుడివైపు మార్జిన్ వదలకుండా :

ఏ విషయాన్నయినా తన వైపునుంచి తప్ప ఇతరుల కోణం నుంచి చూడని వారు ఈ విధంగా ఎడమ వైపు, కుడివైపు అసలు మార్జిన్లు వదలకుండా రాస్తారు. ఇలాంటి వారు నలుగుర్లో ఉన్నప్పుడో, బస్సులో ప్రయాణించేటప్పుడో వీళ్ళు Comfortable గానే వుంటారు గానీ వీరివల్లే ఇతరులు ఇబ్బంది పడాల్సివస్తుంది.

నాలుగు వైపులా ఎక్కువ మార్జిన్లు వదిలి న్యూస్‌పేపర్లో ఒక 'కాలమ్' లాగానో, కవితలు రాసినట్లో రాసేవారు నలుగురి సహాయం లేకుండా ఏ పనీ చేయలేని వారయి వుంటారు. అందరిలాగే తనని తాను ఈ సమాజం లోనూ, పరిస్థితులతోనూ ఇమి డ్చుకోలేని వారు. వారధి"ని నిర్మించేసు కుంటారు.

## అక్షరాల వంకర :





ఏ విషయాన్నయినా తన వైపునుంచి తప్ప ఇతరుల కోణం నుంచి చూడని వారు ఈ విధంగా ఎడమ వైపు, కుడివైపు అసలు మార్జిన్లు వదలకుండా రాస్తారు. ఇలాంటి వారు నలుగుర్లో ఉన్నప్పుడో, బస్సులో ప్రయాణించేటప్పుడో వీళ్ళు Comfortable గానే వుంటారు గానీ వీరివల్లే ఇతరులు ఇబ్బంది పడాల్సివస్తుంది.ఏ విషయాన్నయినా తన వైపునుంచి తప్ప ఇతరుల కోణం నుంచి చూడని వారు ఈ విధంగా ఎడమ వైపు,

స్థూలంగా పైన చూపిన బొమ్మ అక్షరాలను ఎడమవైపుకి వంచి, నిటారుగా మరియు కుడివైపుకి వంచి రాసేవారి మనస్తత్వం గురించి చెబుతోంది. అదృష్టవశాత్తూ 'మంచి' లక్షణాలను తెలిపే 'కుడివైపు వంకర' మన సమాజంలో 70 శాతం రాస్తే; 18 శాతం నిటారుగా; మిగిలిన 12 శాతం అక్షరాలను ఎడమవైపుకి వంచి రాస్తున్నారు. (ఇంగ్లీషు రాసేటప్పుడు).


## వీరి గురించి విడివిడిగా, మరింత వివరంగా తెలుసుకుందాం :

**ఎడమవైపుకి వంచి రాసేవారు :** వీరు వీరి గురించి తప్ప ఇతరుల గురించి ఆలోచించరు. అంతర్ముఖులు (INTROVERT) . వీరికి ఆత్మవిశ్వాసం ఉంటుంది. చేసే పనిని సగం దాకా చేసి, ఆపేసి మళ్ళీ కొత్త పనిని ప్రారంభించే నైజం వీరిలో ఉంటుంది. ఎవరినుంచయినా సహాయం పొందికూడా' థాంక్స్'చెప్పడానికివ ఎనస్కరించదువీ రికి.ఒ ంటరితనానికిఇ ష్టపడతారు.




**ఎక్కువ ఎడమవైపుకి వంచి రాసేవారు :**

వీరు స్వార్థానికి ఉదాహరణ. ఎవరితోనూ కలవరు. చాలా 'రిజర్వ్‌డ్'గా ఉంటారు. వీరి ఆలోచనలు వీళ్ళను చాలా ప్రభావితం చేస్తాయి. ప్రతి దాన్నీ తిరస్కరించే నైజం వీరిలో ఎక్కువగా ఉంటుంది.





**నిటారుగా రాసేవారు :**

వీరు మధ్యస్థంగా వుంటారు. వర్తమానంలో బ్రతికేస్తూ వుంటారు. నిన్నటి గురించి ఆలోచించకపోవడం మంచి లక్షణమే అయినా వీరు రేపటి గురించి కూడా ఆలోచించరు. వీరికి మంచి క్రమశిక్షణ వుంటుంది. వీరు ఏ విషయాన్నయినా logical గా ఆలోచించి విశ్లేషించగలుగుతారు. వీరివి షయంలోగానీ,ప రులవి షయంలోగానీప క్షపాతాన్నివీ రుస హించలేరు.





**కుడివైపుకి వంచి రాసేవారు :**

వీరి భావాలను స్పష్టంగా అవతలి వారికి వ్యక్తం చేయగలుగుతారు. సున్నిత మనస్కులు. ఎవరైనా కష్టాల్లో వుంటే వీరు వెంటనే స్పందిస్తారు. వీరు నలుగురితో కలవడానికి ఇష్టపడి, వారి ఆలోచనలకు విలువనిచ్చే స్వభావం కలవారు. వీరికి భవిష్యత్తు మీద ఎంతో ఆశ, నమ్మకం ఉంటుంది (EXTROVERT ).



**ఎక్కువ కుడివైపుకి వంచి రాసేవారు :**

వీరు మరీ సున్నిత స్వభావం కలవారు. చిన్న చిన్న విమర్శలను కూడా మనసులో ఉంచుకుని కుమిలిపోతారు. సినిమాల్లోని విషాద ఘట్టాలకు కూడా కంటతడిపెట్టే మనస్తత్వం వీరిది. కాస్త ఆనందానికి ఉబ్బితబ్బిబయి, చిన్న విషాదానికి నీరు కారిపోయే మనస్తత్వం.




**మరింకేం, మొదలెట్టండి విశ్లేషణ :**

గుర్తుంది కదా, మీ చేతిరాతయినా ఇంకొకరిదయినా ప్రత్యేకించి విశ్లేషించడం కోసం రాయకుండా ఇదివరకే రాసి వున్న రెండు కాగితాలు తీసుకుని విశ్లేషించడం ప్రారంభించండి. ముందుగా అక్షరాల వంకర, మార్జిన్లు స్టడీ చేసి ఇంతకు ముందు వివరించిన లక్షణాల కోసం పరికించి ఒక ఐడియాకి రండి.

ప్రతి అక్షరాన్ని, దాని ఆకారాన్ని జాగ్రత్తగా పరిశీలించి ఇంతకు ముందు చూపిన ఉదాహరణలతో పోల్చి చూడండి. కనీసం ఇరవై నుంచి ముప్పయి లక్షణాలు (మంచివీ, చెడువీ) ఇట్టే చెప్పెయ్యవచ్చు. చెయ్యి చూసి, ముఖం చూసీ చెప్పడం గురించేమో గానీ 'చేతిరాత చూసి చెప్పడం' మాత్రం పూర్తిగా శాస్త్రీయం (Scientific ) అని నమ్మండి–

# ఉద్యోగ నియామకం, నేరపరిశోధనల్లో హ్యాండ్ రైటింగ్ అనాలిసిస్

### ఉద్యోగ నియామకాల్లో :

యావత్ ప్రపంచం పెద్ద పెద్ద కంపెనీల్లో అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసేటప్పుడువిద్యార్హతలు, అనుభవం పరిశీలించకముందే చేతిరాత నమూనాలు పరిశీలిస్తున్నారంటే ఈ "హ్యాండ్ రైటింగ్ అనాలిసిస్" ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. ఎంత పెద్ద చదువులు చదివినా ఎంత అనుభవం గడించినా మంచి వ్యక్తిత్వం లేనప్పుడు ఆ అభ్యర్థి వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువని వీరి వివరణ. అటువంటి వ్యక్తిత్వం విశ్లేషించడానికి అభ్యర్థుల చేతిరాతను ప్రామాణికంగా తీసుకోవచ్చని గ్రాఫాలజీ (చేతిరాతనుఆ ధారంచేసుకునివ ్యక్తిత్వాన్నివి శ్లేషించేశాస్త్రం)చెబుతోంది.

ఉదాహరణకు : ఇంగ్లీషులో 'o','a' అనే అక్షరాలు రాసేటప్పుడు కొంతమంది కలవకుండా రాస్తారు. ఇలా కలవకుండా రాసే వారికి వసపిట్టలా ఎక్కువగా మాట్లాడే అలవాటుంటుంది. (Talkative Nature). ఇంటర్వ్యూ "సేల్స్‌మేన్" పోస్టుకయితే వీరిని 'పాజిటివ్'గా పరిగణించవచ్చు. అదే 'లైబ్రేరియన్ పోస్ట్‌కయితే? అదే 'o' అనే అక్షరంలో ఒక లూప్ Loop ) కనబడితే (a) రహస్య స్వభావం కలిగివుంటారు. ఎంత పెద్ద/చిన్న లూప్ ఇచ్చారన్న దాన్ని బట్టి ఎంతటి రహస్య స్వభావమో అంచనా వెయ్యొచ్చు. కానీ రెండు లూప్స్ కనబడితే (o) నిజం కన్నా తియ్యగా అబద్ధాన్ని చెప్పగల నేర్పరితనం వీరికుంటుంది. ( Liers)

అలాగే 't' అనే అక్షరం మీద రాసే అడ్డగీత కుడివైపు మాత్రమే ఉండి, కాస్త పైకి లేచినట్లు ఉంటే ( )వీ రికికోపంఎ క్కువగాఉ ంటుంది.అ దేఎ డమవైపుకేవ్ఉంటే (-t) వీరు ప్ర తి విషయాన్నీ 'వాయిదా' వేసే నైజం కలిగివుంటారు. చిన్నదిగా రాస్తే ( t ) స్వార్థపరులు, మరీ పెద్దదిగా రాస్తే (-t-) పొంగిపొరలే ఉత్సాహవంతులు (Over Excited ). అంచేత – చెప్పొచ్చేదేంటంటే – మీ చేతిరాత ఎవరికన్నా ఇవ్వడమంటే – మీ జుట్టుని వాళ్ళ చేతికివ్వడం లాంటిది. మీ 'రాత' చూశాక జుట్టు నిమురుతారో, జుట్టు పట్టుకు బాదుతారో మీరు వ్రాసిన విధానం బట్టి తేలిపోతుంది.

ఏ అక్షరాలు ఎటువంటి లక్షణాలు తెలియజేస్తున్నాయో, ఎటువంటి వ్యక్తిత్వం గలవారు ఎలాంటి ఉద్యోగానికి పనికివస్తారో విశ్లేషించి ఉద్యోగ నియామకాల్లో ఈ 'గ్రాఫాలజీ'ని ఎంతో అర్థవంతంగా వినియోగించుకోవచ్చు. రానున్న పది సంవత్సరాల్లో అమెరికా వంటి అభివృద్ధి చెందిన

దేశాలు ఉద్యోగ నియామకాల్లో చేతిరాత విశ్లేషణ (Handwriting Analysis) ను ప్రధానాంశంగా పరిగణనలోనికి తీసుకోవాలను కుంటున్నారంటే దీని విశిష్టత మనం అర్థం చేసుకోవచ్చు. మిగతా ఏ విషయం కన్నా – చేతిరాత ద్వారా వ్యక్తిత్వాన్ని విశ్లేషించడం ఉద్యోగ నియామాకాల్లో 'ప్రాధమికం' కావడం – ఎంతో మందిని చేతిరాతలో 'శాస్త్రీయత' చూపడానికి చురుకుదనం వహించేలా చేసింది. మీరుకూడా....జాగ్రత్తగా. ..సరిగ్గారాయండేం! ***Write Right***

## నేర పరిశోధనలో 'చేతిరాత' పాత్ర :

"సంతకాల్ని ఫోర్జరీ చేసి, ఒకళ్ళు రాసినట్టుగా ఇంకొకళ్ళు రాసి జనాల్ని, కోర్టుల్ని మభ్యపెట్టడం – కేవలం సరయిన "చేతిరాత విశ్లేషకులు" లేకపోబట్టే.

అవును. ఎలా అయితే ఏ ఇద్దరి వ్యక్తిత్వాలు, గొంతుకలు, వేలిముద్రలూ ఒకేలా వుండవో, ఏ ఇద్దరి చేతిరాతలూ ఒకేలా వుండవన్నది పచ్చినిజం. ఎవ్వరూ మీరు రాసినట్టు రాయలేరు; మీరూ ఎవరు రాసినట్టూ రాయలేరన్నది వాస్తవం. అక్షరాల సైజులోనో, వత్తిడిలోనో, వంకరలోనో, స్పేసుల్లోనో, మార్జిన్లలోనో, కనీసం ఒక అక్షరం రాసే విధానంలోనో కూలంకషంగా పరిశీలిస్తే తేడాలు తేటతెల్లమవుతాయి. ఈ అధ్యయనాన్నే "శాస్త్రీయం" చేసి, సైకాలజీతో మేళవించి, 'గ్రాఫాలజీ'ని డెవలప్ చేసి, నేర పరిశోధనా విభాగంలో – అది వాళ్ళే రాశారా, ఇంకెవరయినా 'వాళ్ళలాగా' రాయడానికి ప్రయత్నించారా అని కనిపెట్టేస్తారు.

**ఉదాహరణకి :** ఒక ఆత్మహత్య కేసులో శవం దగ్గర Suicidal Note (మరణించిన వ్యక్తి చనిపోయేముందు రాసిన ఉత్తరం) పరిశీలిస్తే... ఆ వ్యక్తే రాశాడా, లేదా వేరే ఎవరయినా ఆ వ్యక్తిని చంపి ఆ వ్యక్తి చేతిరాతను అనుకరిస్తూ రాశారా అన్నది ఇట్టే తెలుసుకోవచ్చు. చనిపోయే ముందు ఆ వ్యక్తి మానసిక పరిస్థితి, ఎవర్నైనా చంపిన తర్వాత ఆ వ్యక్తి మానసిక పరిస్థితి ఒకేలా ఎందుకుంటాయి? చనిపోయిన వ్యక్తికి కాగితం మీద 'తేలిగ్గా' రాసే అలవాటుంటే – అనుకరించడానికి ప్రయత్నించిన వ్యక్తి టెన్షన్ వల్ల బాగా వత్తిపట్టి రాయొచ్చు.

(భౌతికంగా ఆ చేతిరాత చనిపోయిన వ్యక్తి చేతిరాతను పోలివున్నా) అదే విధంగా i అనే అక్షరం మీద 'అతనికి' చుక్కలు పెట్టే అలవాటుంటే 'ఇతను' సున్నాలు ( o ) పెట్టి వుండవచ్చు. 'm' అక్షరాన్ని అతను (m ) ఇలా రాస్తే 'ఇతను' ఇలా రాసుండవచ్చు ( *m*) ఎడమవైపు ఎక్కువ మార్జిన్లిచ్చే అలవాటుంటే తక్కువ ఇవ్వడం, పదాల మధ్య తక్కువ స్పేస్‌లకు బదులు ఎక్కువో, ఎక్కువ స్పేస్‌లకు బదులుతక్కువో....అంతేకాకుండాఅక్షరాలంహాపాల్లోవేలాదితేడాలుకనిపెట్టొచ్చు.

నేర పరిశోధనల్లో అమెరికావంటి అభివృద్ధి చెందిన దేశాలే కాకుండా ఇండియా వంటి అభివృద్ధిచెందుతున్నదేశాల్లోనూఈ చేతిరాతవి శ్లేషణప రిగణనలోవుంది. వ నరాష్ట్రరాజధాని హైద్రాబాదులో నేరపరిశోధన విభాగానికి చెందిన ఒక డిపార్ట్‌మెంట్‌లో ప్రతినిత్యం కొన్ని వందల చేతిరాతలువి శ్లేషించబడుతూవుంటాయి!

**మనం రాసిందాన్ని బట్టే**
**మార్కులొస్తాయి.**
**తద్వారా మన 'ఇంటెలిజెన్స్'**
**అంచనా వేస్తారు**
**కాబట్టి - చేతిరాత కేవలం మన భావాల్ని**
**వ్యక్తపరచే సాధనమే కాదు, మన 'తెలివి**
**తేటల్ని' తూకం వేసే**
**పరికరం కూడా!**
**గుర్తుంచుకోండి!**


**అక్షరాలను**
**అందంగా**
**రాయడానికి**
**కావలసినవి :**
**1) మామూలు పెన్**
**2) విపరీతమైన ఆసక్తి**
**3) భూదేవంత ఓపిక**

# సంతకం - విశ్లేషణ

**సం**తకమనేది వ్యక్తిత్వానికి ప్రతిబింబం. పదిమందితో మనం మెలిగే విధానం. మన గుణగణాల్ని ఎదుటివారు గుర్తించాలనే స్వభావం, సృజనాత్మకత, ఓపిక వంటి లక్షణాలు సంతకం ద్వారా అంచనా వేయవచ్చు. పెద్దవాళ్ళు కొంతమంది పేరు 'రాసినట్టు' సంతకం చెయ్యడం, మరికొంత మంది ఈసీజీ గ్రాఫులాగా సంతకం చెయ్యడం చూస్తుంటాం. చేతిరాతకు Subconcious mind తో సంబంధం వున్నట్టే సంతకానికి కూడా వుంది. చేతిరాతయినా అప్పుడప్పుడూ పరిస్థితులను బట్టి ఒక రోజులోనే మారిపోతూనే వుంటుంది గానీ, సంతకం మారదు. సంతకంలో కూడా క్రమేణా మార్పులు చేసుకుంటూ ఉంటాయి కానీ టైం పడుతుంది. చేతిరాతలాగా ఒక్క రోజులోనో, ఒక్క గంటలోనే మారదు. చేతిరాత రాసేటప్పటి కన్నా 'సంతకం' చేసేటప్పుడు మనం ఎక్కువ శ్రద్ధ( concious ) గా వుంటాం.


అయితే, ప్రత్యేకించి సంతకానికి 'రూల్స్' అంటూ ఏవీ వుండవు. చాలామంది నా వర్క్‌షాప్స్ పూర్తికాగానే 'నా సంతకం ఎలాచెయ్యమంటారండీ' అనడుగుతూ ఉంటారు. అసలు సంతకం అంటేనే మీ ఇష్టం వచ్చినట్టు చేయగలిగేది. కాకపోతే రెండవసారి, ప్రతీసారీ 'అదే విధంగా' చెయ్యగలగడమే దీంట్లో రూల్. ఆయా వ్యక్తులు మనస్తత్వాలను బట్టి, పెరుగుతున్న వాతావరణాన్ని బట్టి, చుట్టూ వున్న సమాజాన్ని బట్టి కొంతమంది బారెడు సంతకం చేస్తే కొంతమంది ఇంకు, ఎనర్జీ దండగన్నట్టు చిన్నదిగా చెయ్యడం, పూలు పూలుగా, పిచ్చి గీతల్లా నానా విధాలుగా చెయ్యడం చూస్తుంటారు. ఎలాంటి సంతకాలు ఎలాంటి మనస్తత్వాలను వివరిస్తాయో ఇప్పుడు చూద్దాం.

**వాక్యాలు, సంతకం ఒకే సైజులో వుంటే :**




వీరు నలుగురిలో వున్నా, ఒక్కరే వున్నా; పబ్లిక్‌లోనైనా ప్రైవేట్‌గానైనా ఒకే విధంగా వ్యవహరిస్తారు.ఏ ంచెప్తారో అ దేచేస్తారు.ఏ ంతచేశారో అ ంతేచెబుతారు.

**వాక్యాలకన్నా సంతకం పెద్దదిగా వుంటే :**





వీరు నలుగురి కళ్ళూ వీరి మీదే వుండాలని ఆరాటపడుతూ వుంటారు. అందరూ వీరిని అభినందించాలని, గుర్తించాలనీ ఎప్పుడూ ప్రయత్నిస్తూ ఉంటారు.

**వాక్యాలకన్నా సంతకం చిన్నదిగా వుంటే :**




వీరికి ఆత్మ న్యూనతాభావం, అభద్రతా భావం ఎక్కువగా ఉంటాయి. పదిమందిలో ఉన్నప్పుడు సిగ్గు, బిడియాలతో వెంటనే ఎవర్నీ కలవరు. 'రిజర్వ్‌డ్'గా ఉంటారు.

**అక్షరాలు కుడివైపుకి వంగి, సంతకం నిటారుగా వుంటే :**




చూడగానే తెలిసిపోతుంది. వీరు చెప్పేదొకటయితే, చేసేది మరొకటి. అంతగా నమ్మదగ్గవారు కాదు. ఎలాంటి భావాల్నయినా ముఖంలో కనపడకుండా ఎంతో హుందాగా వ్యవహరిస్తుంటారు.

అలాగే... వాక్యాలు స్పష్టంగా రాసి సంతకం అస్పష్టంగా చేసేవారు వాళ్ళ భావాల్ని ఎప్పుడూ వ్యక్తం చెయ్యాలని వువ్విళ్ళూరుతుంటారు. మంచి వక్తలు. అలాకాకుండా, వాక్యాలు అస్పష్టంగా

రాసి, సంతకం స్పష్టంగా చేసేవారు; భావాల్ని వ్యక్తపరిచే సామర్థ్యం వీరికుండదు. వీరు ఎప్పుడు ఎక్కడ రాసినా "చదివే వాడి ఖర్మ" అన్నట్టు రాస్తారు.

కానీ వారి గురించి అందరూ తెలుసుకోవాలని, వీరి గొప్పలు అందరికీ తెలియాలని అనుకుంటుంటారు. ఇలా రాసేవారు అరుదుగా వుంటారు.

కాబట్టి సంతకం చేసేటప్పుడు కూడా చాలా జాగ్రత్తగా వుండాలని తెల్సిందికదా; ఇప్పటికిప్పుడు మీ సంతకాన్ని మార్చేసుకకోలేకపోయినా, దాని సైజుని మార్చుకోవచ్చు. సంతకం ఎప్పుడూ కాగితానికి కుడివైపు మాత్రమే చెయ్యండి. (ప్రత్యేకించి సంతకానికి కేటాయించిన స్థలం ఎడమవైపు ఉంటే తప్పు!) సంతకం క్రింద గీసే గీత మన మానసిక సామర్థ్యాన్ని గురించి చెబుతుంది కాబట్టి గీయడం మంచిదే. కానీ నాలుగైదు గీతలు గీయకండి. నీటి అలల్లాగా క్రిందకు గీకకండి. ఆ గీత కింద పెట్టే చుక్కల విషయానికొస్తే ఆత్మ న్యూనతా భావాన్ని అభద్రతా భావాన్ని సూచిస్తాయి కాబట్టి ఆ చుక్కలు పెట్టక పోవడమే మంచిది.

**అర్థమయ్యేలా చదవడం, చదివింది**
**ఇంకొకళ్ళకు అర్థమయ్యేలా "రాయడం"**
**విద్యార్థికి ఉండవలసిన ముఖ్యాతి ముఖ్యమైన లక్షణాలు !**
**ఎందుకంటేఇ ండియావ ంటిదేశాల్లో**
**నూటికి 85 శాతం పైగా**
**నిర్వహించే పరీక్షలు 'చేతిరాత' ఆధారంగానే!**

## చేతిరాతలో మార్పుల ద్వారా మనస్తత్వాన్ని మార్చగల

# గ్రాఫో-థెరపీ

**ఈ** రోజుల్లో buzz word పర్సనాలిటీ డెవలప్‌మెంట్. ఈ 'వ్యక్తిత్వ వికాసం' ప్రతీచోటా ప్రతి వారికి చర్చనీయాంశమైంది. మన brain కి వున్న శక్తి సామర్థ్యాలను వినియోగించుకుని జీవితంలో సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులెదురైనా ఆత్మస్థైర్యంతో 'ముందడుగు' వేసేలా వ్యక్తుల్ని చైతన్యవంతుల్ని చెయ్యడం ఇందులో భాగం.

మన 'చేతిరాత'లో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా కూడా మనల్ని మనం ఆ విధంగా తీర్చుకోవచ్చంటే మీరు ఆశ్చర్యపోతారేమో ! చేతిరాత ద్వారా మనస్తత్వాన్ని ఉన్నది ఉన్నట్లుగా విశ్లేషించడం 'గ్రాఫాలజీ' ద్వారా సాధ్యమవుతుందని తెలుసుకున్నాం గదా ! ఆ శాస్త్రానికి 'సైకాలజీ'ని జోడించి జరిపిన పరిశోధనలాధారంగా చేతిరాతలో మార్పులు చెయ్యడం ద్వారా మనస్తత్వం తదనుగుణంగా మారుతుందని శాస్త్రజ్ఞులు ఋజువు చేశారు. ఈ శాస్త్రం పేరే "గ్రాఫో-థెరపీ".

### ఇదెంత వరకూ ప్రామాణికం?

ఇది అచ్చంగా శాస్త్రీయం. మానసిక శాస్త్రవేత్తలు, చేతిరాత విశ్లేషకులు జరిపిన పరిశోధన ద్వారా అభివృద్ధి చేసిన అధ్యయనం. ఉదాహరణకు - ఇద్దరు వ్యక్తులు వారి వారి చేతిరాతల విశ్లేషణ కోసం ఒక గ్రాఫాలజిస్టు వద్దకు వచ్చి వారి చేతిరాత నమూనాలను ఇచ్చారనుకుందాం. అందులో ఒక వ్యక్తి కోపిష్టి; ఇంకో వ్యక్తి శాంత స్వభావి అనుకుందాం. మనం ఇంతకు ముందు తెలుసుకున్న 'గ్రాఫాలజీ' ప్రకారం కోపిష్టి చేతిరాతలోని *t* అనే అక్షరం గమనిస్తే... *t* ఇలా ఉందనుకుందాం. శాంత స్వభావి చేతిరాతలోని *t* ని గమనిస్తే... *t* ఇలా ఉందనుకుందాం. సరిగ్గా ఇక్కడే ఒక సైకాలజీ తెలిసిన గ్రాఫాలజిస్టు మెదడులో ఓ మెరుపులాంటి 'ఆలోచన' వచ్చింది. రెండవ వ్యక్తి (శాంతస్వభావి) రాసిన అక్షరం మొదటి వ్యక్తి (కోపిష్టి)తో తూ.చ. తప్పకుండా అభ్యసింప జేయిస్తే ఆశ్చర్యకరంగా మొదటి వ్యక్తిలో చీటికీ మాటికీ కోపం తెచ్చుకునే మనస్తత్వం క్రమేపీ తగ్గిపోయి శాంతస్వభావి కావడంగ`మనించారు.

ప్రపంచ ప్రఖ్యాత చేతిరాత విశ్లేషకులు బార్ట్.ఎ.బగెట్ మాటల్లో చెప్పాలంటే "నేను *t* అక్షరం మీద రాసే *t* బార్ కాస్త ఎత్తులో, *d* అక్షరంలో లూప్ తొలగించి రాయడం ప్రారంభించాక నా జీవితంలో ఎన్నో మంచి మార్పులు గమనించాను. మా కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు

కూడా నేను కొన్ని అక్షరాల్లో చేసిన చిన్న చిన్న మార్పుల ద్వారా నా జీవితంలో సంభవించిన మార్పులు గమనించారు. నాకు ఈ గ్రాఫో–థెరపీ శాస్త్రాన్ని పరిచయం చేసిన Dr. Ray Walker గారికి నా కృతజ్ఞతలు” అన్నారాయన.

## ఇదెలా పని చేస్తుంది?

మనం రాసే చేతిరాతకు “చెయ్యి” మాత్రమే ఆధారం కాదు. నరాలు, కండరాలు, మెదడు, Subconcious mind – ఇవన్నింటి ఫలితమే మన చేతిరాత. కాగితం మీద మనం ఏదైనా రాస్తున్నామంటే– Subconcious mind మెదడుకు జారీ చేసిన సందేశాల వల్ల కండరాలు, చేతి నరాల ద్వారా వేళ్ళు కదలడం ద్వారా అక్షరాలు పడుతున్నాయి. ప్రపంచంలో ఏ ఇద్దరి చేతిరాతలూ ఒకలా ఉండవంటారు చేతిరాత నిపుణులు. అమెరికాకు చెందిన ప్రఖ్యాత Statistian ఏమంటారంటే – 68 ట్రిలియన్ల మందిలో ఒకసారి మాత్రమే ఇద్దరి చేతిరాతల మధ్య సారూప్యం ఉండే అవకాశాలున్నాయని (ఒక ‘ట్రిలియన్’ అంటే మిలియన్ × మిలియన్ × మిలియన్ !)

ఇలా Subconcious mind నుంచీ చేతివేళ్ళలోని నరాల వరకూ కలిగే ప్రక్రియల ద్వారా ఏ విధంగా ఒక వ్యక్తి మనస్తత్వాన్ని విశ్లేషించగలుగుతున్నారో, చేతిరాతలో చిన్న చిన్న మార్పులు చేయడం ద్వారా ఈ ప్రక్రియకు వ్యతిరేకంగా – వేళ్ళ నరాలు, కండరాలు, మెదడు తద్వారా Subconcious mind లో మార్పులు కలిగించడమే ‘గ్రాఫో–థెరపీ’ శాస్త్రీయంగా చేసే పని.

‘ఇలాంటి’ ఆహారపు అలవాటున్నవారు, ‘ఇలా’ వ్యాయామం చేసేవారు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని “అధ్యయనం” చేసి మనందరికీ వైద్యులు ఎలా అయితే ‘ఇలాంటి’ ఆహారం తీసుకుంటూ, ‘ఇలా’ వ్యాయామం చెయ్యండని చెబుతున్నారో – గ్రాఫాలజీ ద్వారా మనస్తత్వ విశ్లేషణలు చేసి చేసీ చేతిరాతలో ‘మంచి’ మార్పులు సూచించే గ్రాఫో–థెరపీ కూడా అంతే. అందువల్ల మనస్తత్వంలో కూడాఆ యా‘ మంచి’వ ారు్పలుచోటుచేసుకుంటాయన్నమాట.

## గ్రాఫో-థెరపీ యొక్క అద్భుతమైన సూచనలు :

ఈ క్రింది అక్షరాలలో ఇచ్చిన మార్పులను కనీసం నెల రోజులు క్రమం తప్పకుండా అభ్యసించండి. ఎందుకంటే Psychology ప్రకారం మనలో చోటు చేసుకునే ఏ మార్పుకయినా కనీసం 21 రోజులు పడుతుంది. 21 నుంచి 30 రోజులు మీరు అభ్యసించడం ద్వారా ఆ విధమైన Strokes కు మీరు అలవాటయిపోతారు. తద్వారా ఎప్పుడు ఎక్కడ ఏం రాసినా మీరు ఈ Positive strokes వాడే అవకాశం... తద్వారా Positive attitued అలవడే అవకాశం ఉంటుంది.

1)‘ t ,‘ d’ అ నేఅ క్షరాలలోఇ లా gapరాయకండి:


(ఇలా రాసేవారు చాలా మొండిగా ఉంటారు. మొండితనంతో, మూర్ఖత్వంతో వీరికి మంచి స్నేహం)



ఇలా రాయండి :



2 )‘ y’ ,‘ g’ ల ంఇ లారాయండి:



(ఇలా రాసే వారు విజయం సాధించడానికి కాస్త ముందే ఆ పనిని వదిలేస్తూ ఉంటారు. చివరి దాకా కష్టపడి ఇంకాస్తలో సాధిస్తారనగా, విసిగివేసారి అంతటితో ఆ పనిని పక్కనపెట్టి ఇంకోపని వైపు దృష్టి సారిస్తారు.)

ఇలా రాయండి



3) ‘t రాసేటప్పుడు‘ t బార్( అడ్డగీత)ను సూదిమొనలాగా వంగించకూడదు.



(ఇలా రాసేవారు గుచ్చినట్లు మాట్లాడతారు. అన్నింటికీ పెడర్థాలు తీసే నైజం వీరిది వీరి మాటలు పరులకు బాధపడేలా చేస్తాయి)

ఇలా రాయండి :



4) ‘i’ అ నేఅ క్షరంవీ ఁద‘ గీత’గీ యకండి



( ‘i’ మీద గీత వీరి ‘చిరాకు’ గురించి చెబుతుంది. ఈ చిరాకే కోపానికి దారితీస్తుంది. i’ ‘మీద గీత(క్రిందివైౖపుకువ(ంటే‘ తాత్కాలికంగా’(ప్రస్తుతంచి రాకుగాఉ న్నట్లు;‘ i’ వీ ఁదగీ తకఁడివైపుకు ఉంటేఇ తరులవీ ఁద;ఎ డమవైపుకుఉ ంటేవారివీ ఁదవారికేచి రాకు)

ఇలా రాయండి :




5) t’ అనేది గ్రాఫాలజీ/గ్రాఫోథెరపీ లలో చాలా ప్రాముఖ్యత ఉన్న అక్షరం. i’ మీద రాసే అడ్డగీత( ‘ t బార్)(క్రిందివైౖపుకిఒ ంగినట్లురాయకూడదు.



వీరు అందరినీ ‘డామినేట్’ చేయడానికి ప్రయత్నిస్తారు. ప్రతి విషయమూ వారికి తెలుసునని ఇంకొకరికి తెలపాలని అన్నింట్లోనూ తలదూరుస్తుంటారు. చుట్టు పక్కల వారిని ఇబ్బంది పెడుతూ ఉంటారు.

ఇలా రాయండి :



6) ఎట్టి పరిస్థితుల్లోనూ '*o*' లో రెండు లూప్స్ వుండకూడదు.



(వీరికి అబద్దాన్ని నిజంకన్నా అందంగా చెప్పే నేర్పు వుంటుంది. వీరికి తెలియకుండానే అబద్దంవైపువెుగ్గుచూపుతుంటారు)

ఇలా రాయండి :



7) ఇంగ్లీషు అక్షరాలు (చిన్నవి) కొన్ని ఎత్తుగానూ, కొన్ని మధ్యస్థంగానూ, కొన్ని క్రిందకు ఉంటాయి, ఉండాలి, అన్నింటినీ ఒకే ఎత్తులో రాయకండి.




(వీరు ఆ క్షణం కోసం బ్రతికేస్తూ ఉంటారు. రేపటిమీ, భవిష్యత్తు మీద వీరికి నమ్మకం ఉండదు. రాబోయే రోజు కోసం ఆలోచించకుండా వర్తమానానికే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారు)




8) అక్షరాలను ఎడమవైపుకి వంచి రాయకండి :




(వీరు ప్రతి పనిని, ప్రతి మనిషిని శంకిస్తూ ఉంటారు. చేసే పని మధ్యలోనే ఉపసంహరించుకుంటూ ఉంటారు.)

ఇలా రాయండి :




9) అక్షరాల ప్రారంభంలో (ప్రత్యేకించి Capital Letters రాసేటప్పుడు) సున్నాలు రాయకండి.




(వీరు అసూయాపరులు. ఇతరులు చేసే పని మీద వీరి దృష్టి ఎక్కువగా ఉంటుంది. వీరు బాగుపడినా, బాగుపడకపోయినా ఇతరులు బాగుపడితే సహించలేని మనస్తత్వం)

ఇలా రాయండి :

*m T Y W*


10) ఒకే పదానికి సంబంధించిన అక్షరాలను వేరు వేరు కోణాల్లో రాయకండి.

*Dual Personality* ×

(వీరు రెండు నాల్కలతో వ్యవహరిస్తుంటారు. ద్వంద్వ వ్యక్తిత్వం వుంటుంది)

ఇలా రాయండి : *Personality* ✓

11) వాక్యాలను ప్రారంభించేటప్పుడు రాసే Capital Letters మరీ పెద్దవిగా రాయకండి.





(వీరికి అహంభావం ఎక్కువగా ఉంటుంది. నాకు తెలిసినన్ని ఇంకెవరికీ తెలియదని, నా కంటేగొప్పవారులేరనీవిర్రవీగుతుంటారు)

ఇలా రాయండి :




12) 'y', 'j' వంటి అక్షరాలను కుడివైపు ముగించకండి.



(వీరు చాలా మొరటుగా ప్రవర్తిస్తుంటారు. ప్రతి మాటనూ క్రూరంగా మాట్లాడతారు. వీరు 'బాగున్నారా' అని పలకరించినా 'తంతా' అన్న అర్థం వస్తుంది)

ఇలా రాయండి :



13) 'p' అనే అక్షరంలో 'o' బాగా గీతకు తగలకుండా రాయకండి.



(వీరు ప్రతి చిన్న విషయానికీ వాదనలోకి దిగుతారు. 'తాపట్టిన కుందేటికి మూడే కాళ్ళ'నే రకమన్నమాట. ఎదుటివారు కాస్త బలహీనంగా అనిపిస్తే వీరి వాదనకు ఆజ్యం పోసినట్టే !)

ఇలా రాయండి :



# క్యాలిగ్రఫీ

ప్రపంచంలో 'చదవడం' తెలిసిన ప్రతి ఒక్కరూ చదవగలిగేలా ముద్రించేదే 'ప్రింట్'. చేత్తో 'ప్రింట్' లాగా రాయగలిగే కళ పేరే 'క్యాలిగ్రఫీ'. ***Calligraphy is an art of producing beautiful handwriting*** అంటోంది డిక్షనరీ. అలా చేత్తోనే అలవోకగా పెన్ లేదా పెన్సిల్‌ని అందమైన గీతల కలబోతతో సుందరమైన అక్షరాలను రాయగలగడం ఈ చాప్టర్‌లో చూద్దాం. ఇందుకు ముఖ్యంగా కావలసినవి మూడు : 1) సాధారణ పెన్ లేదా పెన్సిల్ 2) విపరీతమైన ఆసక్తి 3) భూదేవంత ఓపిక.

ముందుగా – అందంగా రాయడం పుట్టుకతో వచ్చే కళ అనో, దేవుడిచ్చిన వరమనో అనుకునేఅ పోహన ంంచిబ యటకుం ండి.ఎ ందుకంటేపుట్టగానేఎ వరూరాాయరు;దేవుడసలు 'చేతి'ని సృష్టించింది 'రాయడం' కోసం కాదు కాబట్టి. మొన్న మొన్న మనం – మన అవసరాల కోసం, భావాల్ని వ్యక్తపరచడం కోసం, విజ్ఞానాన్ని భద్రపరచడం కోసం మనకు మనమే కనిపెట్టుకున్న ఒక సాంకేతిక పరికరమే – 'చేతిరాత'. దాన్ని అందంగా రాసినా, అసహ్యంగా రాసినా మనమే కారణమవుతాం. కానీ.... దేవుడు కానే కాదు ! కదా ! మరింకేం.... "నేనూ అందంగా రాయగలను... అదేం పెద్ద బ్రహ్మవిద్య కాదు" అన్న అంతులేని ఆత్మవిశ్వాసంతో మొదలెట్టండిక !

"స్వరములు ఏడైనా రాగాలెన్నో.... " అన్నాడో సినీ కవి.


ఎన్ని రకాల అందమైన అక్షరాలు రాయాలన్నా ఏడు స్ట్రోక్స్ తెలిసుండాలి. క్యాలిగ్రఫీలో ఆ స్ట్రోక్స్‌ని' 'ఎలిమెంట్స్"( Elements) అ ంటారు.అ ందుకే' 'ఎలిమెంట్‌లుఏ డైనా ఫాంట్‌లెన్నో... " అంటాడు రచయిత. (ఒక్కోసారి అక్షరాన్ని రాసే విధానాన్ని ఒక్కో ఫాంట్ అనొచ్చు) సంగీతం నేర్చుకునే ముందు సప్త స్వరాల గురించి అవగాహన, అభ్యాసం ఎంత అవసరమో, క్యాలిగ్రఫీ నేర్చుకునే ముందు ఆ ఏడు ఎలిమెంట్స్ గురించి చర్చించుకుందాం.

అక్షరమైనా, అంకె అయినా కొన్ని గీతల సమ్మేళనమే. ఆ గీతలకు సాంకేతిక పదమే 'ఎలిమెంట్స్'. ఎలిమెంట్స్‌ని ఎంత అందంగా రాస్తామో, ఎంత అర్థవంతంగా ఒకదానితో ఒకటి కలుపుతామో అంత అందంగా అక్షరం తయారవుతుంది. ఆ ఏడు ఎలిమెంట్స్‌నీ ఇక్కడ చూద్దాం.

ఈ గీతలను Single Ruled Paper మీద పై లైనూ క్రింది లైనూ తాకుతూ వాటి మధ్య ఒకే విధమైన స్థలం వదులుతూ కనీసం ఒక పేజీ అభ్యసించండి.

ఈ క్రింద ఉన్న ఎలిమెంట్స్ అదే విధంగా చెయ్యండి.

**1వ ఎలిమెంట్ :**



**2వ ఎలిమెంట్ :**



3వ ఎలిమెంట్ :

4వ ఎలిమెంట్ :

**5వ ఎలిమెంట్ :**


**6వ ఎలిమెంట్ :**

**7వ ఎలిమెంట్ :**

ఉదాహరణకు మనం రాసే Capital Letters తీసుకుంటే

'A' అనే అక్షరం రాయాలంటే ఈ ఎలిమెంట్స్‌లోని 2, 1, 4 ఎలిమెంట్స్ కలయికే 'A'


గమనించండి :




'M'అ నేఅ క్షరానికి: ( 3,1 ,2 ,3 ఎ లిమెంట్స్)



'S'అ నేఅ క్షరానికి: ( 5,6 ఎ లిమెంట్స్)




'H'అ నేఅ క్షరానికి: ( 3,4 ,3 ఎ లిమెంట్స్)





ఇలా అన్ని అక్షరాలూ కేవలం ఈ ఏడు ఎలిమెంట్స్‌ని అర్థవంతంగా కలిపి తయారు చేసుకోవచ్చు. (అలాగే అన్ని అంకెలు కూడా!) అంతేకాదు ఈ ఏడు ఎలిమెంట్స్ మిశ్రమంతో ఒక ఆర్టిస్టిక్ ఫాంట్ తయారుచేద్దాం.


**ఫాంట్ - 1 (** Show Time **) :**


ప్రతి అక్షరాన్నీ Single Ruled Paper మీద రెండు రూల్ మధ్యరాయడం ప్రారంభించండి. ప్రతి అక్షరానికీ ముందుగా ఏ ఎలిమెంట్ రాయాలి, క్రమేపీ ఎలా పూర్తి చేయాలో 'నెంబర్ల'తోనూ, ఏ దిశలో రాయాలో బాణం గుర్తులతోనూ (Directional Arrows ) సూచించడం జరిగింది.



1
3
2
5
4



3
1
2
5
6
4



1
2



3
1
2
4



3
4
1
2
5



3
1
2
4
5



1
2
3
4
5



3
7
1
2
5
6
9
4
8



3
1
2
4



3
2
1



3
1
2
5
6
7
4
8



3
4



1
2
3
4
5
6
7



1
2
3
4



1
2
3
4



3
1
2
4
5



1
2
3
4
5



3
1
2
4
6
5
7
8



2
1
2
1



1
2



3
1
2
4



5
6
1
3
4
2


4
1
3
2



2
1
3
4
5
7
6



3
2
1
5
6
4




ఇదే ఫాంట్‌ని కొద్ది మార్పులతో ఇంకా ఎంతో అందంగా తయారు చేసుకోవచ్చు. గమనించండి.




**ఫాంట్ -2 (Chancery)**

అదే విధంగా ఇంకొక ఫాంట్‌ని నేర్చుకుందాం. కేవలం దిశను సూచించే బాణం గుర్తులు (Directional Arrows) మరియు ఏ గీత (Stroke ) ముందు, ఏ Stroke తరువాత రాయాలి అని తెలియజేసే నెంబర్లు అనుసరించడం ద్వారా ఎంతో సులభంగా నేర్చేసుకోవచ్చు Happy Practicing!
















































1
1



1
2
1
2



1
2
1
2








1
2
1
2


1
2
3
1
2
3

ఇంతకు ముందు నేర్చుకున్న ఏడు ఎలిమెంట్స్‌ని అర్థవంతంగా కలుపనుతూ క్యాలిగ్రఫీలో ఇంకో ఫాంట్ నేర్చుకుందాం. మళ్ళీ ఒకసారి ఎలిమెంట్స్ క్షుణ్ణంగా అభ్యసించి ఈ ఫాంట్ రాయండి, సులభమవుతుంది.   All the best.

**ఫాంట్ –3** (Avante Garde)

Aa   Bb   Cc   Dd   Ee

Ff   Gg   Hh   Ii   Jj

Kk Ll Mm Nn Oo

Pp Qq Rr Ss Tt

Uu Vv Ww

Xx Yy Zz

# *Beautiful Handwriting Course*

**By**

*Y. Mallikarjuna Rao*

- చేతి రాత స్పష్టంగా, అందంగా మార్చుకోవడమెలా ?
- రాసేటప్పుడు పెన్, పేపర్, హ్యాండ్ ఎలాంటి పొజిషన్స్‌లో ఉండాలి ?
- చేత్తోనే చూడముచ్చటైన డిఫరెంట్ పాంట్స్ స్వయంగా రాసుకోండి (క్యాలిగ్రఫీ)
- మీ చేతిరాతతో మీ సైకాలజీని సరిపోల్చుకోవడమెలా ?
- సంతకాన్ని బట్టి మీ మనస్తత్వం
- హ్యాండ్ రైటింగ్ ఈజ్ బ్రెయిన్ రైటింగ్
- చేతిరాతను మార్చుకోవడం ద్వారా మనస్తత్వాన్ని కూడా సరిదిద్దు కోవడమెలా ?
- ప్రపంచ ప్రసిద్ధ చేతిరాత విశ్లేషకులేమంటున్నారు ?
- నేరపరిశోధన, ఉద్యోగ నియామకాల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తున్న హ్యాండ్ రైటింగ్ అనాలిసిస్

. . . . . వంటి ఇంకా ఎన్నెన్నో అద్భుతమైన అంశాలతో, క్యాలిగ్రఫీ, గ్రాఫాలజీ, గ్రాఫోథెరపీ వంటి శాస్త్రీయ పరిశోధనలనాధారంగా, ప్రపంచ ప్రసిద్ధ హ్యాండ్‌రైటింగ్ అనలిస్ట్ బార్ట్ బాగెట్ వద్ద శిక్షణ పొంది, ఇరవై వేల మందికి పైగా శిక్షణ నిచ్చిన **వై. మల్లికార్జున రావు** అందిస్తున్న అద్భుత కోర్స్, సౌత్ ఇండియాలోనే మొట్టమొదటిసారిగా మీ కోసం . . .




Website : www.ymallikarjun.com